తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం
11 ఫిబ్రవరి 2026
పేజీలు : 8
Follow :

# ముగిసిన ఎన్నికల ప్రచారం

## పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు కట్టుదిట్టం

**పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఇన్చార్జి కలెక్టర్ గరిమ అగర్వాల్..**





**సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 10 (జనంసాక్షి)** సిరిసిల్లలో మున్సిపల్ ఎన్నికల్లో హోరాహోరిగా పీఠం సాధించేందుకు చేసిన ప్రచారానికి తెరపడింది.సిరిసిల్లలో గత ఆరు రోజులుగా ప్రధాన పార్టీలు విస్తృత ప్రచారం చేపట్టాయి. ఈసారి తెలంగాణ జాగృతి ఫార్వర్డ్ బ్లాక్ ద్వారా మునిసిపల్ ఎన్నికల బరిలోకి రావడం గమనార్హం.ఈసారి పవన్ కళ్యాణ్ ఏర్పాటు చేసిన జనసేన పార్టీ అభ్యర్థులు బరిలోకి దిగడం పట్టణ ప్రజలకు ఆసక్తికరంగా మారింది.39 వార్డుల్లో 178 మంది అభ్యర్థులు బరిలో వున్నారు. జనసేన, ఫార్వార్డ్ బ్లాక్ నుండి యువత పోటాపోటీగా ప్రచారం చేశారు. మొత్తానికి ప్రధాన పార్టీలతో పాటు జాగృతి,ఫార్వర్డ్ బ్లాక్ ఇండిపెండెంట్ అభ్యర్థులు యువకులు ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు వచ్చి ఓటర్లను కలుస్తూ తమదైన శైలిలో వినూత్నంగా ప్రచారంలో ముందున్నారు. వీరు చేసిన ప్రచార ప్రభావం ప్రధాన పార్టీలపై పడే అవకాశం ఉంది. ఈసారి ఎక్కువకెక్కువ సిట్టింగ్ పార్టీ అయిన కాంగ్రెస్ తో బిఆర్ఎస్, బిజెపిలు తలపడ్డాయి. ప్రచారంలో ఆయా పార్టీల పోటీ అభ్యర్థులతో పాటు స్థానిక ఎమ్మెల్యే,అధికార పార్టీ జిల్లా ఇంఛార్జిలు, నాయకులు, అధ్యక్షులు సైతం మున్సిపల్ ఎన్నికల్లో హోరాహోరీగా ప్రచారం చేస్తూ రోడ్ షోలు, కార్నర్ మీటింగ్ లో పాల్గొన్నారు. స్థానిక నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. సిరిసిల్లాలో ఎక్కువ శాతం నేత కార్మికులు, బీడీ కార్మికులు ఉండడంతో వారి ఓటు నాడీ కోసం అనేక మాటల తూటాలు,సంక్షేమ,అభివృద్ధి పథకాల గురించి తలపోశారు. నేడు ఓటింగ్ ఉన్నందున ఈ ఒక్క రోజును బరిలో దిగిన అభ్యర్థులు ఎలా సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. అన్ని రాజకీయ పార్టీలు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు.కేంద్రం నుండే నిధులు వస్తున్నాయంటూ ఒకరు,రాష్ట్రంలో కాంగ్రెస్ ఉన్నందున రాష్ట్రం నుండే నిధులు వస్తున్నాయంటూ మరొకరు,గతంలో ఉన్నటువంటి సంక్షేమ పథకాలు అభివృద్ధి పనుల్ని తామే ముందుండి అమలు చేయిస్తామని ఇంకొకరు,ఇలా హామీలు యిస్తున్నారు.నేడు ఎన్నికల ప్రక్రియ వున్నందున పోలింగ్ కేంద్రాల్లో పోలీసులు పటిష్ట భద్రత ఏర్పాటు చేస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు.ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ఓటు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలను ఇంఛార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగర్వాల్ తో పాటుఎన్నికల అధికారులు పరిశీలిస్తున్నారు.

## కౌంటింగ్ సిబ్బంది యొక్క

# రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

**కౌంటింగ్ సిబ్బంది యొక్క రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియ కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ సమక్షంలో పూర్తి**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10 (జనంసాక్షి):**మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా కౌంటింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ సమక్షంలో మంగళ వారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ సమావేశ మందిరంలో ఎన్నికల సంఘం నిబంధ నలనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఎన్నికలు నిర్వహించవలసి ఉన్న నాలుగు మున్సిపాలిటీలకు సంబం ధించి ఎన్నికల కౌంటింగ్ విధులు నిర్వర్తించే కౌంటింగ్ సూపర్వైజర్లు, అసిస్టెంట్లను రెండవ ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు.కౌంటింగ్ సిబ్బంది మొత్తం సూపర్వైజర్లు 89అసిస్టెంట్లు 178 మంది సిబ్బందిని కేటాయించడం జరిగిందని ఆయా మున్సిపాలిటీల్లో కేటా యించిన వారికి వారి వారి మున్సిపాలిటీ ల్లో 12వ తేదీన మధ్యాహ్నం 2.00 గంటలకు శిక్షణ తరగతులు నిర్వహిం చడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్లు విక్టర్ , మదిమోహన్, సిపిఓ రఘునందన్ ఎస్ ఓ శివకుమార్, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు ఉన్నారు.

## కరీంనగర్లో తిరుగులేని శక్తిగా బిజెపి..

# జనం గుండెల్లో బిజెపి



- కరీంనగర్ బల్దియా పై కాషాయ జెండా ఎగరడం ఖాయం..
- గత కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు వచ్చింది "0" ఇప్పుడు 40 గెలుస్తామని చెప్పడం పెద్ద "జోక్"..
- కాంగ్రెస్, ఎంఐఎం, బిఆర్ఎస్ లకు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి..
- కరీంనగర్ భవిష్యత్తు, అభివృద్ధి కోసం బిజెపి అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించండి..
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర..

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 10 (జనంసాక్షి) :**
భారతీయ జనతా పార్టీ జనం గుండెల్లో ఉందని, వరుసగా రెండు సార్లు జరిగిన కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బీజేపీ కి బ్రహ్మరథం పట్టి, బండి సంజయ్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించారని, ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా బిజెపి అభ్యర్థులు మల్కా కొమరయ్య, అంజి రెడ్డిలను ఆశీర్వదించి గెలిపించారని, బిజెపి జనం గుండెల్లో ఉందనడానికి పార్లమెంటు, ఎమ్మెల్సీ ఫలితాలే నిదర్శనమని, నేడు జరగబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా పట్టణ ప్రజలంతా బిజెపి వైపు ఉన్నారని, కార్పొరేషన్ ఫలితాల అనంతరం కరీంనగర్లో బిజెపి తిరుగులేని శక్తిగా అవతరించనుందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. మంగళవారం రోజున కరీంనగర్ లో ఆయన మాట్లాడుతూ... 11న జరిగే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి విజయ కేతనం ఎగురవేస్తుందని, కరీంనగర్ మేయర్ స్థానాన్ని కైవసం చేసుకుని, బల్దియా పై కాషాయ జెండా ఎగరవేసి తీరుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రెండేళ్లయిన నగరపాలక సంస్థ అభివృద్ధి గురించి పట్టించుకోని, కార్పొరేషన్ కు ఒక్క పైసా ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వ పాలన తీరుపై పట్టణ ప్రజలంతా ఆగ్రహంతో ఉన్నారన్నారు. గత కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచింది గుండు "సున్న" నేడు ఈ ఎన్నికల్లో 40 సీట్లు గెలుస్తామని కాంగ్రెస్ నేతలు ప్రకటనలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, గడిచిన రెండేళ్లలో ఏ ఒక్క హామీని సక్రమంగా అమలు చేయలేదనే భావన ప్రజల్లో ఏర్పడిందన్నారు. అందుకే మున్సిపల్ కార్పొరేషన్ లో గట్టెక్కడానికి చీకటి స్నేహితులు ఎంఐఎం తో లోపాయి కారి ఒప్పందం చేసుకొని , మైనార్టీ ఓట్లతో గట్టెక్కడానికి తీవ్రంగా ప్రయత్నం చేస్తుందని ఆయన ఆరోపించారు. ఎంఐఎం, కాంగ్రెస్ కలిసి కరీంనగర్ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోవాలనే ఆశతో అనేక రాజకీయ డ్రామాలు చేస్తుందన్నారు. అలాగే బిఆర్ఎస్ పార్టీకి ఎన్నికల్లో ఓటు వేయడం దండగని, ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే కరీంనగర్ అభివృద్ధి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. నేడు అధికారంలో లేని బిఆర్ఎస్ కు ఓటు వేసి ప్రజలు నష్టపోవద్దని, డివిజన్ అభివృద్ధిని ప్రమాదంలోకి నెట్టవద్దన్నారు. గతంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ లకు నగరపాలక సంస్థ అధికారాలను అప్పగించిన కరీంనగర్ కు ఒరగా బెట్టిందేమీ లేదన్నారు. అందుకే నేడు జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ , ఎంఐఎం, బిఆర్ఎస్ లకు తగిన బుద్ధి, గుణపాఠం చెప్పాలని, కరీంనగర్ అభివృద్ధి కేవలం బిజెపితోనే సాధ్యమన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కరీంనగర్ పట్టణానికి స్మార్ట్ సిటీ హోదా ఇచ్చి , వేలకోట్ల నిధులను అందించిందన్నారు. స్మార్ట్ సిటీ నిధులతోనే కరీంనగర్ పట్టణ రూపురేఖలు మారాయన్నారు. కరీంనగర్ అభివృద్ధి కోసం మోడీ ప్రభుత్వం, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కట్టుబడి ఉన్నారన్నారు. కరీంనగర్ భవిష్యత్తు , అభివృద్ధి కోసం బిజెపి అభ్యర్థులను గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

# రాష్ట్రంలోని మహిళలను కోటీశ్వరులను చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

### రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు



**మల్లాపూర్, ఫిబ్రవరి 10,(జనం సాక్షి)**మహిళలను కోటీశ్వరులను చేయడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు అన్నారు కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలంలోని రత్నాపూర్ గ్రామంలో స్థానిక సర్పంచ్ గొండ రాజేందర్ తో కలిసి వివో భవనానికి ఈరోజు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా జువ్వడి కృష్ణారావు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారికతను దృష్టిలో ఉంచుకొని మహిళలను కోటీశ్వరులను చేయడము కోసం వివిధసంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని జువ్వాడి కృష్ణారావు అన్నారుఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట స్థానిక సర్పంచ్ గొండ రాజేందర్ మాజీ ఎంపీపీ నల్ల రాజన్న కాంగ్రెస్ నాయకులు వంజరి మల్లేశం మాజీ సర్పంచ్ ముద్దం రాజేందర్ రెడ్డి గ్రామ వార్డ్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లయ్య చర్ల సతీష్ భాష మహేందర్ బోడ మల్లేష్ బోడు లింగన్న గ్రామ మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# సైబర్ నేరాలు బ్యాంక్ సేవలపై అవగాహన కల్పిస్తున్న ఆర్ఎం వెంకటేష్



**ముస్తాబాద్ ఫిబ్రవరి 10 (జనం సాక్షి)**ప్రతి బ్యాంకు ఖాతాదారులు బ్యాంక్ సేవలు వినియోగించుకుంటూ ఇటీవల పెరుగుతున్న సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ ఎస్బిఐ రేంజ్ ఆర్ఎం వెంకటేష్ వినియోగదారులకు కోరారు మండల కేంద్రంలో మంగళవారము. ఎస్బిఐ బ్రాంచ్ పోతుగల్ శాఖ బ్యాంక్ ఖాతాదారులతోపాటు వివిధ సంఘాల నాయకుల తో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆర్ ఎం వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై బ్యాంకు సేవలపై సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు అప్రమత్తంగా ఉండాలని ఆర్థిక అవగాహన పెంపొందించుటకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్బిఐ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం లో భాగంగా ప్రతి వినియోగదారుడికి ఆర్థిక అవగాహన అవగాహనను పెంపొందించే లక్ష్యముతో కేవైసీ సురక్షిత బ్యాంకింగ్ బ్యాంకు అందిస్తున్న డిపాజిట్ ఉత్పత్తులు సామాజిక భద్రత ప్రధానమంత్రి జన్ ధన్ యోజన ఖాతాలు భీమా పథకాలపై వివిధ రకాల రుణ సదుపాయాలపై వినియోగదారులకు వివరించారు ప్రతి ఒక్కరూ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు రైతులు ఆర్థికంగా ఎదిగినప్పుడే బ్యాంకులు అభివృద్ధి బాటలో నడుస్తాయని రుణాలు పొందుటలో తిరిగి చెల్లించుటలో ఖాతాదారులు సహకరించాలని కోరారు ఇటీవల అధికమవుతున్న సైబర్ నేరాలపై ప్రతి ఖాతాదారుడు అప్రమత్తంగా ఉంటూ సెల్ఫోన్లో వచ్చే లింకులను టచ్ చేయవద్దని బ్యాంకు ఇతర ఇతర ఆఫీసుల నుండి అధికారుల అంటూ ఫోన్లు చేసిన మీ బ్యాంకుకు సంబంధించిన వివరాలైన ఖాతా నెంబర్ అయినా ఇతరులకు తెలుపరాదన్నారు. ఎలాంటి అనుమానాలు వచ్చిన స్థానిక బ్యాంకుల్లో వివరించాలని అప్రమత్తంగా ఉంటేనే సైబర్ నేరాల పట్ల పడకుండా ఉంటామన్నారు. ప్రతి వ్యక్తి ఎస్బిఐలో ఇన్సూరెన్స్ పొంది ఉండాలి. టూ వీలర్ నుండి హెలికాప్టర్ వరకు ఇన్సూరెన్స్ కట్టి ఉంటే ఎంతో లాభం చేకూరుస్తుంది. ఎస్బిఐ పోతుగల్ బ్రాంచ్ శాఖలో వ్యక్తిగత లోన్లు చిరు వ్యాపారులకు పురోభివృద్ధి సాధిస్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో ,ముస్తాబాద్ ఎస్బిఐ మేనేజర్ శ్రీకాంత్ అసిస్టెంట్ మేనేజర్ శ్రీకాంత్, సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి ఉపసర్పంచ్ విజయ్, ఈవో రమేష్, బిక్షపతి, బ్యాంక్ ఖాతాదారులు వార్డు సభ్యులు స్థానికులు పాల్గొన్నారు

# హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ సర్వీసెస్‌లో

## విద్యారత్న అవార్డు అందుకున్న

### ప్రైవేటు ఉపాధ్యాయుడు మోరె శ్రీనివాస్



**వీణవంక ఫిబ్రవరి 10 (జనం సాక్షి)** వీణవంక మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ప్రైవేట్ఉపాధ్యాయుడు హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ సర్వీసెస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మోరె శ్రీనివాస్ ఫిబ్రవరి 8 తేదీన రవీంద్ర భారతిలో హ్యూమన్ రైట్స్ ప్రొడక్షన్ సర్వీసెస్ అవార్డుల్లో భాగంగా సమాజానికి అందిస్తున్న ఉత్తమ సేవలను గుర్తించి విద్యారత్న అవార్డు అందజేసి,శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ సర్వీసెస్ లో పేదలకు అండగా నిలుస్తూ,బడుగు బలహీన వర్గాలకు హక్కులపై అవగాహన కలిగిస్తూ,ఉపాధ్యాయుడిగా విద్యార్థులకు,జిల్లా అధ్యక్షులుగా సమాజానికి ఉత్తమ సేవలందిస్తున్న మోరె శ్రీనివాస్ విద్యారత్న అవార్డు కు ఎంపిక అభినందనీయమని, తెలుపుతూ తోటి ఉపాధ్యాయ బృందం,తోపాటు గ్రామస్తులు సంతోషా న్ని వ్యక్తపరిచారు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మహాత్మా గాంధీ నేషనల్ అవార్డుకు ఎంపికైన సడిమెల శోభారాణి

**ముస్తాబాద్ ఫిబ్రవరి 10 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన సడిమెల శోభారాణి వికలాంగుల సమస్యల పట్ల పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వికలాంగుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ మరియు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను గుర్తించి ఈరోజు హైదరాబాద్ రవీంద్ర భారతిలో రాజన్న సిరిసిల్ల జిల్లా వికలాంగుల జిల్లా కన్వీనర్ సడిమెల శోభారాణికి మహాత్మా గాంధీ నేషనల్ అవార్డు మేమెంటోను అందజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వికలాంగుల సమస్యల పరిష్కారానికి పోరాడి సాధించడంలో మందకృష్ణ మాదిగ పట్టుదల కృషివల్లే మహాత్మా గాంధీ నేషనల్ అవార్డుకు నేను ఎంపిక కావడం జరిగిందని ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల నాయకులందరికీ మందకృష్ణ మాదిగకు ఇందుకు సహకరించిన అధికారులకు ప్రభుత్వానికి నాతోటి వికలాంగులందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు



# వీరాపూర్‌లో శంకుస్థాపన వేదికపై సమస్యల ప్రస్తావన



గ్రామ సమస్యలపై ఎమ్మెల్యేకు మొర

**జనం సాక్షి రాయికల్:**మండలంలోని వీరాపూర్ గ్రామంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడానికి వచ్చిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్కు గ్రామస్తులు తమ సమస్యలను వినిపించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో మరుగుదొడ్లు లేకపోవడంతో గ్రామానికి వచ్చే ప్రభుత్వ సిబ్బంది, అధికారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. అలాగే గ్రామానికి అదనపు బస్సు సౌకర్యం కల్పించాలని, ఓ వార్డులో డ్రైనేజీ నిర్మాణం లేకపోవడంతో మురికి నీరు రోడ్డుపైకి వస్తోందని తెలిపారు. ఎల్లమ్మ ఆలయం వద్ద మిషన్ భగీరథ పైప్‌లైన్ లీక్ అవుతుండటంతో తక్షణమే మరమ్మతులు చేయాలని, మైనారిటీలకు ఫంక్షన్ హాల్ నిర్మించాలని గ్రామ మహిళలు ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీని వెంటనే మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు. అదనపు బస్సు సర్వీస్ పునరుద్ధరణ కోసం రవాణా శాఖ మంత్రితో మాట్లాడి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# పోతుగల్ వాసుకి

## అవార్డు పురస్కారం

**ముస్తాబాద్ ఫిబ్రవరి 10 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన మాచర్ల మధు కి ఇండియన్ వెడ్డింగ్ ఫోటోగ్రఫీ ఎక్స్ లెన్స్ అవార్డు పురస్కారం అందుకున్నారు. సోమవారం హైదరాబాద్ లోని కె బి ర్ కన్వెన్షన్ లో జరిగిన ఫోటో పరివార్ . ఫోటో ఫినా ఎడిటపాయింట్ ఆధ్వర్యంలో జరిగిన ప్రొఫెషనల్ ఇండియన్ వెడ్డింగ్ ఫోటోగ్రాఫర్స్ ఫెస్టివల్ ఈవెంట్ లో జేఎన్టీయు ప్రొఫెసర్ కమల్ రాయ్ అరుణ్ కుమార్ ఫిల్మ్ మేకర్ పంజాబ్ చేతుల మీదుగా అవార్డు తీసుకున్నారు. బాపూ్జ అకడమి భూపాల్ కుమార్, అభిమన్యు, ఎడిటపాయింట్ రమేష్, ఓంప్రకాష్ తెలంగాణ రాష్ట్ర ఫోటో వీడియో గ్రాఫర్స్ రాపర్తి శ్రీనివాస్ గౌడ్ , సచిన్ బోర్, గోల్డి చావల,గణేష్ నాగపూర్ మహారాష్ట్ర గుజరాత్ పంజాబ్ జార్ఖండ్ నుండి వచ్చిన ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్స్ ఈ అవార్డు ఎంపిక చేశారు. తదుపరి ఈ కార్యక్రమం లో పాల్గొని అభినందనలు తెలిపారు



# పిట్ల దేవరాజు కుటుంబానికి ఆర్థిక సాయం



**ముస్తాబాద్ ఫిబ్రవరి 10 (జనం సాక్షి)**గల్ఫ్ దేశం బహ్రెయిన్‌లో ఉపాధి నిమిత్తం పని చేస్తున్న మన పోతుగల్ గ్రామానికి చెందిన పిట్ల దేవరాజు కుటుంబా నికి ఆర్థిక సాయం గుండె పోటుతో అకస్మాత్తు గా మృతి చెందడం తీవ్ర విషాదాన్ని కలిగించింది. దేవరాజు గారి అకాల మరణంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు శోకసంద్రంలో మునిగిపోయారు.ఈ విషాద ఘటన నేపథ్యంలో బాధిత కుటుంబానికి 12వ వార్డు మెంబర్ ఆది శేఖర్ మానవతా దృక్పథంతో బియ్యం సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో పోతుగల్ గ్రామ సర్పంచ్ పెద్ది గారి యాదమ్మ శ్రీనివాస్ . తోట ధర్మేందర్ జిల్లా అధ్యక్షులు, గిసా అనిత శ్రీనివాస్ కీసర లాస్య నవీన్ చెప్పురి శ్రీనివా స్ బాలయ్య రాజయ్య బుస కుమార్ నాంపల్లి రాజయ్య పాల్గొని, దేవరాజు గారి కుటుంబాన్ని పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గ్రామ పెద్దలు, స్థానికులు కూడా కుటుంబానికి అండగా నిలిచారు.

# తాగునీటి కోసం ముందస్తు చర్యలు

## సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో

**సదాశివనగర్ ఫిబ్రవరి 10 (జనం సాక్షి)**మండలంలోని మోడెగాని× గ్రామంలో మిషన్ భగీరథ గ్రిడ్ ఐఇ భానుచందర్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, గ్రామ సర్పంచ్ గౌడెల్లి గంగాధర్, ఉప సర్పంచ్ పిల్లి గంగమణి, వార్డు సభ్యులు గాంధారి నర్సింలు కలిసి గ్రామంలో పర్యటించారు.ఈ సందర్భంగా గ్రామంలోని త్రాగునీటి వనరులు, మోటార్లు, పైప్‌లైన్లు, ఓవర్‌హెడ్ ట్యాంకులను సమగ్రంగా పరిశీలించ చడమైనది.వేసవిలో త్రాగునీటి కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టుటకు నిర్ణయించడమైనది

## క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రజా బాట

### ట్రాన్స్‌కో ఎడపల్లి సబ్ డివిజనల్ ఏడి ప్రభాకర్




ఎడపల్లి, ఫిబ్రవరి 10 ( జనంసాక్షి ) : క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలకు పరిష్కారం చూపాలనే లక్ష్యంతో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ట్రాన్స్ కో ఎడపల్లి సబ్ డివిజనల్ ఏడి ప్రభాకర్ స్పష్టం చేశారు. మంగళవారం ఎడపల్లి మండలం జానకంపేట్ గ్రామంలో విద్యుత్ అధికారులు ప్రజా బాటను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు నేరుగా గ్రామ ప్రజల వద్దకు వెళ్లి తక్కువ వోల్టేజ్, లూజ్ వైర్లు, విద్యుత్ బిల్లుల సమస్యలు, ట్రాన్స్ఫార్మర్ లోపాలు, చెట్ల కొమ్మల కారణంగా సరఫరాకు ఏర్పడుతున్న అంతరాయాలు వంటి సమస్యలను తెలుసుకుని, వాటిని అక్కడికక్కడే పరిష్కరించే చర్యలు చేపట్టారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడం, వినియోగదారుల్లో నమ్మకం కల్పించడం, విద్యుత్ శాఖ సేవలను మరింత మెరుగుపరచడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎడపల్లి సబ్ డివిజన్ ఏడీ ప్రభాకర్ మాట్లాడుతూ,ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను నేరుగా తెలుసుకుని, తక్షణమే పరిష్కరించేందుకు ప్రజాబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా లో వోల్టేజ్ సమస్యలు, బిల్లుల సవరణలు, ట్రాన్స్ఫార్మర్ మరమత్తులు, చెట్ల కొమ్మల తొలగింపు వంటి పనులను ప్రాధాన్యతతో చేపడుతున్నామని చెప్పారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే విద్యుత్ శాఖ లక్ష్యమని పేర్కొన్నారు. విద్యుత్ సమస్యలు ఎదుర్కొంటున్న వారు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అదేవిధంగా 1912 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కూడా తమ ఫిర్యాదులను నమోదు చేయవచ్చని ఆయన సూచించారు. ఈ ప్రజా బాట కార్యక్రమంలో సర్పంచ్ ఎస్ అనురాధ కిషన్ గౌడ్, ఉప సర్పంచ్ నీలం కృష్ణ, వార్డు సభ్యులు క్రాంతి కుమార్, మురళి, గఫార్, హాజార్ , పంచాయతీ కార్యదర్శి సందీప్, లైన్ ఇన్స్పెక్టర్ హైమద్ పాషా, సబ్ ఇంజినీర్ జావేద్ ,లైన్ మెన్ జేఎల్ఎం మహేష్, గ్రామ పెద్దలు, విద్యుత్ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధిహామీ పనులను పరిశీలించిన

### సాలూర ఎంపీడీవో శ్రీనివాస్



బోధన్, ఫిబ్రవరి 10 ( జనంసాక్షి ) : సాలూరు మండలంలోని సాలంపాడు, సాలంపాడు క్యాంప్, సాలూరు క్యాంప్ గ్రామాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలతో పాటు గ్రామంలో చేపట్టిన ఉపాధి హామీ పథకం పనులను మంగళవారం సాలూర మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయడంతో పాటు ప్రారంభ దశలో ఉన్న లబ్ధిదారులు చురుకుగా పనులు చేపట్టాలని అందుకు గ్రామ పంచాయతీ కార్యదర్శులు దృష్టి సారించాలని ఆదేశించారు. అలాగే గ్రామంలోని కూలీలకు పని కల్పిస్తున్న ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి ఒక్కరికి పని కల్పించాలని ఆయన స్పష్టం చేశారు. వారం వారం ఉపాధి హామీ పథకం కూలీలకు డబ్బులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు హరిత, రఘుపతి రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ షాదుల్లా, కారోబార్ శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

### సర్పంచ్ చంద్రశేఖర్



పిట్లం ఫిబ్రవరి 10(జనం సాక్షి) పిట్లం మండల కేంద్రంలోని ముఖ్య మంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను సర్పంచ్ చంద్రశేఖర్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సేవలు లభించని వ్యాధులకు సైతం వైద్య సహాయం నిమిత్తం ముఖ్యమంత్రి సహాయం నిధి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తుందని అన్నారు. గ్రామంలో అనారోగ్యంతో బాధపడే బాధితులు వెంటనే సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అవేజ్ బేగ్, ఏఎంసీ డైరెక్టర్ నజీర్, వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు , ఇమ్రోజ్, బలరాం తదితరులు పాల్గొన్నారు.

## రానున్నది వేసవికాలం ప్రజలకు తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలి

### సర్పంచ్ పెద్ది గారి యాదమ్మ



ముస్తాబాద్ ఫిబ్రవరి 10 (జనం సాక్షి )ప్రజలకు రానున్న వేసవిలోమంచినీరు అందించుటకు ఇబ్బందులు కలగకుండా అధికారులు ముందస్తు ప్రణాళికల్తో చేపట్టాలని మండలంలోని పోతుగల్ గ్రామ సర్పంచ్ రెడ్డి గారి యాదమ్మ శ్రీనివాస్ అధికారులను కోరారు. భాగంగా మంగళవారం మండలములోని పోతుగల్ గ్రామంలో సర్పంచ్ పెద్ది గారి యాదమ్మ శ్రీనివాస్ తో కలసి మిషన్ భగీరథ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మండలంలోని గ్రామాల్లో రానున్న వేసవికాలంలో ప్రజలకు తాగునీరు సక్రమంగా సరఫరా చేయుటకు మిషన్ భగీరథ అధికారులు మండల అధికారులతో కలిసి సర్పంచులు కార్యదర్శులు తో కలిసి రెండు పర్యాయాలు ఎంపీడీవో కార్యాలయములో సమావేశాలు నిర్వహించారు దానిలో భాగంగానే పోతుగల్ గ్రామ సర్పంచ్ పెద్ది గారి యాదమ్మ శ్రీనివాస్ గ్రామంలో అధికారులు మంచినీటి సరఫరా లో ఉన్నటువంటి ఇబ్బందులను స్థానిక పంచాయతీ పాలకవర్గంతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గతంలో గ్రామాల్లో ఇంటింటికి తాగునీరు అందించుటలో పూర్తిస్థాయిలో అధికారులు పర్యవేక్షిస్తూ మరమ్మతులు చేసే వారిని గ్రామపంచాయతీలకు నూతన పాలకవర్గాలు ఏర్పడిన తర్వాత గ్రామాల్లో మంచినీటి పైప్లైన్ల రిపేరు సరఫరా పంచాయతీలకే అప్పగించడంతో సమస్యలు మొదలయ్యాయని ఆమె తెలిపారు గ్రామపంచాయతీలో రూపాయి బ్యాలెన్స్ లేక బాధ్యతలు చేపట్టిన గ్రామాలు ఎన్నో ఉన్నాయని అన్నారు గత రెండు సంవత్సరాల కాలంలో అధికారుల పాలన ఉన్నందున గ్రామాల్లో సమస్యలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయని గతంలో పైప్లైన్ మీటర్ లోపల వేయాల్సిన పైపులు కేవలం ఫీట్ కందకం కూడా తీయకుండా పైపులైన్ వేయడం వల్ల అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని గేటు వళ్ల చెడిపోతే నూతన గేట్ వాల్ కు 1500 కోటి చొప్పున కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు గ్రామపంచాయతీలో డబ్బులు లేవని ప్రస్తుత వేసవిలో నీటి సరఫరాతో పాటు మురుగు కాలువల సమస్య పేరుకపోయినా చెత్తాచెదారం తొలగించుటలో సర్పంచులపై భారం పడుతుందని పేర్కొన్నారు. గతంలో వేసిన పైపుల్లో నాణ్యత లేదని వాటిని వేయడంతో నీరు లీకైన జాగల వాహనాలు వెళ్లడంతో పైపులు పగిలిపోతున్నాయని దీనితో నీటి సమస్యకు ఇబ్బందులు అవుతున్నాయి అన్నారు. అధికారులు స్పందించి నీటిని సరఫరా చేసే పైపులను మరవతులు చేసి ట్యాంకుల్లోకి ప్రజలకు సరిపడు నీరును వచ్చేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. పోతుగల్ గ్రామంలో పైపులైన్లు గేటువాల్స్ సరిగా లేవని ట్యాంకులకు నీరు రాక మా సొంత బావి నుండి ట్యాంకులకు నీరు పంపింగ్ చేస్తున్నామన్నారు. ఇంట్రా ఏఈ దివ్య మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను గతంలో వేసిన పైపులైన్లపై పై అధికారులకు విన్నవిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ వహీద్, ఉపసర్పంచ్ పంచాయతీ కార్యదర్శి వార్డు సభ్యులు. పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

### పెద్దపల్లి డీసీపీ బి.రాంరెడ్డి



గోదావరిఖని, జనంసాక్షి : రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో,నిష్పక్షపాతంగా ఓటు హక్కు వినియోగించుకునేలా పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పెద్దపల్లి డీసీపీ బి.రామ్‌రెడ్డి అన్నారు.గోదావరిఖనిలోని రెడ్డి భవన్‌లో ఎన్నికల విధులకు హాజరైన అధికారులకు..సిబ్బందికి బ్రీఫింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహించే పోలీసు అధికారులు, సిబ్బంది అందరూ, ఎన్నికల కమిషన్‌కు లోబడి పనిచేయాలని సూచించారు.ఎలక్షన్ సమయంలో పోలీసు అధికారులు ఎలక్షన్ రోజు,ఎలక్షన్ తర్వాత బ్యాలెట్ బాక్స్‌లు స్ట్రాంగ్ రూమ్‌కు చేరేవరకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.పోలీస్ స్టేషన్‌ల పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు.పోలింగ్ రోజు,పోలింగ్ కేంద్రాల దగ్గర పాటించాల్సిన నియమాలను తెలియజేశారు.పోలీస్ అధికారులు ఎలక్షన్ సమయంలో సమస్యలు సృష్టించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.పోలింగ్ రోజు పోలింగ్ ఎవ్వరినీ రానివ్వకూడదని పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల లోపల వారు పోలింగ్ కేంద్రాలకు ఎట్టి పరిస్థితిలో సెల్ ఫోన్లు, ఇంక్ బాటిల్స్, ఇతర వస్తువులు తీసుకురాకుండా జాగ్రత్తగా తనిఖీ చేయాలని అన్నారు.ఏదైనా సమస్య వస్తే వెంటనే సంబంధిత అధికారులు సమాచారం అందించాలని అన్నారు. ఎన్నికల రోజు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మొబైల్ రూట్‌లలో ఏదైనా సంఘటన జరిగితే క్షణాలలో రూట్ మొబైల్ టీమ్‌లు అక్కడకు చేరుకొని సమస్యను పరిష్కరించగలగాలని తెలియజేశారు.క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో గోదావరిఖని ఏసీపీ రమేష్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, రామగుండం సీఐ ప్రవీణ్‌కుమార్, గోదావరిఖని టూ-టౌన్ సీఐ ప్రసాద్‌రావు, లింగమూర్తి, గోదావరిఖని వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, ట్రాఫిక్ సీఐ రాజేశ్వర్‌రావు,ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాపూనగర్ గ్రామాన్ని సందర్శించిన ఐ కేర్ ఫౌండేషన్ ప్రతినిధులు




ఎడపల్లి, ఫిబ్రవరి 10 ( జనంసాక్షి ) : ఎడపల్లి మండలం బాపూనగర్ గ్రామాన్ని మంగళవారం ఐ కేర్ ఫౌండేషన్× (ఉదుతల నరేష్ సహచర బృందం ) సందర్శించారు. ఈ మేరకు గ్రామంలోని సమస్యలపై సర్పంచు నగునూరి అనురాధ రాజశేఖర్, వార్డు మెంబర్లు, ప్రజలతో చర్చించి ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు ప్రజలందరికి పరిశుభ్రత పారిశుద్ధ్యం మరియు తాగునీరు వసతులు కల్పించడం ప్రజల ఆరోగ్యం పై సలహాలు సూచనలపై భవిష్యత్తులో కార్యక్రమాలు చేపడతామని వారు స్పష్టం చేశారు. అలాగే డ్వాక్రా సంఘాల గ్రూపుల ద్వారా మహిళా సాధికారిక కార్యక్రమాలు, యువతకు ఉపాధి అవకాశాలు లభించే అవకాశాలను తెలియచేస్తూ బాపూనగర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ఏర్పాటు చేసేందుకు దత్తత తీసుకోవడం జరిగిందని సంస్థ ప్రతినిధి ఉదుతల నరేష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నగునూరి అనురాధ రాజశేఖర్, వార్డు మెంబర్లు, కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డు భూములు కబ్జా చేస్తే కఠిన చర్యలు



## మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్

**బిచ్కుంద ఫిబ్రవరి (జనంసాక్షి)** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్కుంద మున్సిపాలిటీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ మహమ్మద్ అజారుద్దీన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు మరియు బిచ్కుంద ప్రజలతో కలిసి భారీ రోడ్ షో గా వెళ్తూ నాయకులు ప్రజలకు అభివాదం చేస్తూ బిచ్కుంద బస్టాండ్ కు చేరుకొని అక్కడ కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేశారు. కార్నర్ మీటింగ్ లో మంత్రి అజారుద్దీన్ మాట్లాడుతూ బిచ్కుంద మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాల్సిందేనని, ఆ దిశగా ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఉన్నత విద్యా వంతుడని, జుక్కల్ నియోజకవర్గ అభివృద్ధికై పట్టుదలతో, గొప్ప సంకల్పంతో ముందుకు వెళ్తున్నాడని, ప్రజలందరూ ఆయన వెంట నడుస్తూ నియోజకవర్గ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని సూచించారు. కాగా వక్ఫ్ బోర్డు భూములు కబ్జా అయినాయని తమ దృష్టికి వచ్చిందని త్వరలో అలాంటివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మాట్లాడుతూ మీటింగ్ కు భారీ సంఖ్యలో తరలి వచ్చి కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపినందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. భారీ జన స్పందనను చూసి కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖరారు అయిందని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. బిచ్కుంద మున్సిపాలిటీ అభివృద్దే ధ్యేయంగా మేము ముందుకు వెళ్తుంటే బీఆర్ఎస్ పార్టీ నాయకులు అడ్డుపడడానికి కుట్రలు చేస్తున్నారని ఆగ్రహానికి గురయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో అధిక మొత్తంలో నిధులు తీసుకొచ్చి బిచ్కుందను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని, వార్డులలో ఉన్న సమస్యలకు శాశ్వత పరిష్కార మార్గాలు చూపాలని మేము కృషి చేస్తామని పేర్కొన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా బిచ్కుందను ఒక మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్ది అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందిస్తానని ఎమ్మెల్యే వాగ్దానం చేశారు. ప్రజలందరూ అధికార పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించండని, బిచ్కుంద మున్సిపాలిటీ అభివృద్ధి బాధ్యత నేను తీసుకుంటా అని సభా ముఖంగా ప్రజలకు హామీ ఇచ్చారు.

# కాంగ్రెస్‌ను నమ్మి జనం మోసపోవద్దు :కేటీఆర్

**బిచ్కుంద ఫిబ్రవరి (జనంసాక్షి)** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోనిమున్సిపాలిటీ జన ప్రభంజనమై కదం తొక్కింది. బిచ్కుంద బ్రహ్మరథం పట్టింది. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ అభ్యర్థుల తరఫున ప్రచారం చేయడానికి వచ్చిన మాజీ మంత్రి కేటీఆర్ కు బిచ్కుంద ప్రజలు, గోపన్పల్లి, దౌల్తాపూర్, కందర్పల్లి ప్రాంతవాసులు అడుగడుగున బ్రహ్మరథం పట్టారు. జనాలను ముంచేందుకు రేవంత్‌రెడ్డి సర్కార్ చేస్తున్న కుట్రలపై కేటీఆర్ ధ్వజమెత్తారు. సర్కార్ విధానాలను ఎండగట్టారు. మున్సిపాలిటీ కేంద్రంలో మాజీ మంత్రి మాట్లాడారు.ఎన్నో త్యాగాలతో తెచ్చుకున్న తెలంగాణను రేవంత్‌రెడ్డి సర్కార్ సర్వనాశనం చేస్తున్నదని విమర్శించారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చి ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. పెన్షన్లను పెంచలేదని, రైతుబంధు ఊసే ఎత్తడం లేదన్నారు. మహిళలకు రూ.2500, స్కూటీలు అందించలేదని, కల్యాణలక్ష్మి తులం బంగారం ఇవ్వకుండా అన్యాయం చేశారని అన్నారు. ఒక వేల కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపిస్తే ప్రజల మద్దతు తమకే ఉందని, వారు ఇచ్చిన హామీలు ఇక ఎప్పటికి అమలు చేయరని అన్నారు. ప్రజలంతా జాగ్రత్తగా ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. కేసీఆర్ తీసుకువచ్చిన పథకాలను రద్దు చేస్తున్నారని అన్నారు. వారి వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి అక్రమ కేసులతో వేధింపులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దేశానికే దిక్సూచిగా నిలిచే పథకాలను అమలు చేసినట్లు ఆయన వివరించారు. తాము 1. 67లక్షల ఉద్యోగాలు ఇస్తే రేవంత్‌రెడ్డి ఇప్పటి వరకు 10 వేల ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేశారని ఆరోపించారు. తెచ్చుకున్న



తెలంగాణలో సంపదను పెంచుకుంటు ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి ద్వారా అందించామని ఆయన వివరించారు. కాగా నిత్యము కౌన్సిలర్ అభ్యర్థులు వాడవాడకు, గడప గడపకు తిరుగుతూ ఓట్ల కోసం ప్రాధేయపడుతున్నారు. ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే షిండే, ఇంచార్జ్ తానాజి పటేల్, నాల్చర్ రాజు, 1 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి గైని యాదవ్, 2 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి కొట్టె రాములు, 3 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి నాల్చర్ శిరీష బాలు, 4 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిబొమ్మల అనిత, 5 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి గంగాధర్, 6 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి హరిలాల్ పవార్, 7 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి యూసుఫ్ చావుష్, 8 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి పిట్ల సాయి కుమార్, 9 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి చింతల శ్రీనివాస్, 10 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి పోకల్ మౌనిక, 11 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి చంద్రకళా రాజు, 12 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి రూప పవన్ మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పేట్ సంగెం వెల్ఫేర్ ట్రస్టు ఆద్వర్యంలో ఆర్థిక సాయం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10 (జనం సాక్షి)**రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పూర్వ విద్యార్థి కుటుంబానికి పేట్ సంగెం వెల్ఫేర్ ట్రస్టు ఆద్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. గతంలో ఇక్కడ ఉపాధ్యాయులుగా పని చేసిన సమయంలో ట్రస్టును ఏర్పాటు చేశారు పలువరు ఉపాధ్యాయులు. దీంతో ఆ ట్రస్టు లో పూర్వ ఉపాధ్యాయ బృందం, పూర్వ విద్యార్థుల బృంద సభ్యులు అండగా నిలబడ్డారు. లింగంపేట్ మండలం బాణాపూరత శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో పూర్వ విద్యార్థి బాదావత్ లాల్ సింగ్ మృతి చెందాడు. గాందారి మండలం మర్లకుంట తండాకు చెందిన లాల్ సింగ్ కూరగాయలు విక్రయించి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందాడు. కాగా విషయం తెలుసుకొని పేట్ సంగెం వెల్ఫేర్ ట్రస్టు ద్వారా ఆర్థిక సాయాన్ని అందజేసి అండగా నిలబడ్డారు. వారి కుటుంబ సభ్యులకు 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. లాల్ సింగ్ అకాల మృతి పట్ల దిగ్భ్రాంతికి గురయ్యామని తెలిపారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వపు ప్రధానోపాధ్యాయులు రమేష్, ఉపాధ్యాయులు శంకర్, భూమేశ్వర్, బాలరాజు, బాల అర్జున్ గౌడ్, పూర్వ విద్యార్థులు విఠల్, రామాగౌడ్, గణేష్, ప్రవీణ్, దశరథ్, సుభాష్, సంజీవ్, నవీన్ తదితరులు ఉన్నారు.

### ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం కేవైసీ లపై ప్రత్యేక అవగాహన

# సైబర్ మోసాలపై ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలి

## తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ అరుణ్



**చిగురుమామిడి ఫిబ్రవరి10 (జనంసాక్షి)**:రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశానుసారం ఫిబ్రవరి 9నుండి 13ఫిబ్రవరి 2026వరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న ఫైనాన్షియల్ లిటరసీ వీక్ లో భాగంగా కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముదిమాణిక్యంలో కేవైసీ పట్ల ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ముల్కనూర్ బ్రాంచ్ మేనేజర్ అరుణ్ మాట్లాడుతూ కేవైసీని అప్డేట్ చేయడం,సికేవైసీ,మనీ మ్యూల్ గురించి అవగాహన కల్పించారు.ఇందులో భాగంగా తెలియని లింకులతో కేవైసీ చేయవద్దని,సులభంగా వచ్చే డబ్బు కోసం తీసుకునే రిస్క్ ఎప్పుడూ లాభదాయకం కాదు అని సూచించారు.సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు.వీడ్స్ సీఫల నితిన్ మాట్లాడుతూ బ్యాంక్ అకౌంట్ లు సైబర్ నేరాలకు గురికాకుండా జాగ్రత్తగా వినియోగించాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ముదిమాణిక్యం గ్రామ సర్పంచ్ బోయిని రమేష్,ఉపసర్పంచ్ పర్శరాములు,వార్డు సభ్యులు శ్రీనివాస్,జగన్,వివోఏ సరళ,వసంత, మహిళా మండలి అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలు అందించాలి: రామకృష్ణ




**పెద్ద కొడప్గల్ ఫిబ్రవరి 10 (జనంసాక్షి):** విద్యుత్ వినియోగ దారులకు ఉద్యోగులు ఉత్తమ సేవలు అందించాలని టీజీఎన్పీ డీసీఎల్ టెక్నికల్ మెంబర్ రామకృష్ణ సూచించారు. మంగళ వారం పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని విద్యుత్ ఉప కేంద్రంలో విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు సేవలందిస్తున్న సిబ్బందిని అభినందించారు. ఇదేవి ద ంగా అంకితభావంతో సేవలందించాలన్నారు. వినియోగదారులు ఆన్లైన్ లో కూడా ఫిర్యా దులు చేయవచ్చన్నారు. 8 దరఖాస్తులకు గాను 4 సత్వరమే పరిష్కరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ మెంబర్ రామకృష్ణ, ఫైనాన్స్ మెంబర్ సత్యనారాయణ, 4వ ఇండిపెండెంట్ మెంబర్ రాజాగౌడ్, విద్యుత్ శాఖ అధికారులు, వినియో గదారులు ఉన్నారు.

# ల్వచర్ల గ్రామంలో ఎంపీడీఓ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ స్పెషల్ డ్రైవ్

**రామగిరి జనం సాక్షి:02**రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో వేసవిని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు త్రాగునీరు అందించడం కోసం నిలిచిపోయిన మిషన్ భగీరథ పైప్ లైన్ పనులు,పారిశుద్ధ్య , డ్రైనేజ్ పలు సమస్యల పైనఎంపీడీఓ శైలజ,ఖీచిూంఇ శృతి గారి దృష్టికి కల్వచర్ల సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి గారు తీసుకువెళ్లడం జరిగింది.మిషన్ భగీరథ పనులు తొందరగా పూర్తి చేస్తామని ఖీచిూంఇ శృతి గారు హామీ ఇచ్చారు.గ్రామ అభివృద్ధి కోసం అతి తక్కువ సమయంలో అహర్నిశలు కష్టపడుతున్న సర్పంచ్ గారికి ఓఖఆూ శైలజ గారు ప్రత్యేక అభినందనలు తెలపడం జరిగింది, మరింత ఉత్సాహంతో గ్రామాభివృద్ధికి కృషి చేయాలని వారు కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది,పాలకవర్గం మరియు ప్రజలు పాల్గొన్నారు



# సమ్మెపై జీఎం లలిత్‌కుమార్ సమీక్ష



**గోదావరిఖని, జనంసాక్షి :**సింగరేణి ఆర్‌జీ-1 జీఎం కార్యాలయ సమావేశ మందిరంలో కార్మిక సంఘాలు ఫిబ్ర వరి 12 వ తేదీన తలపెట్టిన ఒక రోజు సమ్మె గురించి వివిధ యూనియన్ సంఘాలతో అన్ని విభాగాల ఉన్నతాధి కారులతో ఆర్‌జీ-1 జీఎండి. లలిత్‌కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక సంఘాలు ఫిబ్రవరి 12వ తేదీన తలపెట్టిన ఒక రోజు సమ్మెకు పిలుపివ్వడం జరిగిందని..దీనికి సంబంధించిన ఏ అంశం కూడా సింగరేణి పరిధిలో లేనివని, సమ్మె ఆలోచన విరమించి విధులకు హాజరుకావాలని తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో యూనియన్ నాయకులు ,అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ బైక్ ఢీకొని ఇద్దరికీ తీవ్ర గాయాలు



వీణవంక ఫిబ్రవరి 10 (జనం సాక్షి) వీణవంక మండలంలోని చల్లూరు గ్రామానికి చెందిన ద్విచక్ర వాహనంపై వెళ్తున్న భార్యాభర్తలు అబ్దుల్ సమీ,ఆఫ్రిన్ సుల్తానా చల్లూర్ నుండి జమ్మికుంట వైపు వెళ్తున్న సమయంలో శ్రీరాములపేట గ్రామం వద్ద ఇదే గ్రామానికి చెందిన ట్రాక్టర్ గ్రామం లోపల నుండి ఒకేసారి రోడ్డు పైకి రావడంతో రెండు వాహనాలు ఢీకొని ప్రమాదం జరిగింది.ఈ ఘటనలో బైక్ పై వెళు_న్న భార్య భర్తలకు ప్రమాదంలో తీవ్ర గాయాలు అయ్యాయి.ప్రమాదంలో ఇద్దరికీ కాళ్లు విరిగాయి.గ్రామస్తుల సమాచారం మేరకు108 వాహనంలో మెరుగైన చికిత్స కొరకు కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఈఎంటి ఐలవేణి కుమారస్వామి,పైలెట్ చిలుముల దేవయ్య లు తెలిపారు.

## పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ, నియంత్రణ చట్టం 2013 పక్కాగా అమలు చేయాలి

**ముస్తాబాద్ ఫిబ్రవరి 10 (జనం సాక్షి)**జిల్లాలోని పదిమందికంటే ఎక్కువ ఉద్యోగులు పనిచేసే ప్రతి ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయాలు , సంస్థలు , కంపెనీలు , ఆసుపత్రులు, ఎన్జీవోలు, క్రీడా స్థలాలు, విద్యాసంస్థలు, బ్యాంకులుతప్పనిసరిగా అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఐ సి ఏర్పాటు చేయవలసిందిగా తెలియజేయడమైనది.ఈ చట్టం ప్రకారం కార్యాలయం యొక్క యజమాని లేదా అధికారి తప్పనిసరిగా ప్రతి ఆఫీస్ నందు పది మంది కన్నా ఎక్కువ పని చేస్తున్న ప్రదేశాల్లో ఐ సి సి,ఏర్పాటు చేయడం తప్పనిసరి.అంతేకాకుండా కమిటీ యొక్క పూర్తి వివరాలు కార్యాలయంలో బోర్డులు ఏర్పాటు చేయాలి.

ఫిర్యాదుల పరిష్కారానికి సరైన విధానం పాటించాలి. ఈ నిబంధనలు పాటించని యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తోపాటు భారీ జరిమానా విధించబడును .కావున సంబంధిత యాజమాన్యలు తక్షణమే చర్యలు చేపట్టవలసిందిగాఆదేశించడమైనది. మహిళలను.ముట్టుకోవడం లేక అనవసరంగా తాకాలనుకోవడం, శారీరక సంబంధం పెట్టుకోవాలని కోరడం, ఆశించడం లైంగికపరమైన మాటలు మాట్లాడటం, చేష్టలు చేయడం, లైంగిక సంబంధ చిత్రాలు సామాగ్రిని చూపించడం ఈ చట్టం కింద నేరాలుగా పరిగణించబడి క్రిమినల్ చర్యలతో పాటు ఉద్యోగం నుంచి తొలగించబడును. ఇటువంటి పనులన్నీ మహిళల్లో అభద్రతను కలిగిస్తాయి, మహిళల ఇష్టానికి వ్యతిరేకంగా జరిగే ఈ పనులన్నీ కూడా లైంగిక హింస లేదా వేధింపుల కిందికి వస్తాయి. కాబట్టి మనందరం మహిళలకు సురక్షితమైన పని ప్రదేశాన్ని కల్పించవలసిన బాధ్యత మనందరి మీద ఉంటుంది. అలాగే .మహిళలు పని చేసేటప్పుడు ఎప్పుడైనా ఎక్కడైనా లేక పనికి సంబంధించిన పనుల కోసం బయటికి వెళ్లినప్పుడు కానీ ఇబ్బందులు ఎదుర్కొన్నట్లయితే తప్పకుండా అంతర్గత ఫిర్యాదుల కమిటీకి సమాచారం ఇవ్వాలి. అంతర్గత ఫిర్యాదుల కమిటీ సమాచారాన్ని సేకరించిన వెంటనే విచారణ చేపట్టి, ఆ మహిళకు కావాల్సిన సహాయాన్ని సహకారాన్ని అందిస్తారు. కావున పని ప్రదేశాల్లో హింస జరగకుండా చూసుకోవడానికి ఉద్యోగుల్లో అంతర్గత ఫిర్యాదుల కమిటీ గురించి చైతన్యాన్ని తీసుకురావాలని గౌరవ కలెక్టర్ శ్రీమతి గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో సూచించడం జరిగింది



# ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

## అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అరుణశ్రీ



**గోదావరిఖని, జనంసాక్షి :** ఫిబ్రవరి 11న రామగుండం నగర పాలక సంస్థ వార్డు సభ్యులను ఎన్నుకోవడానికి నిర్వహిస్తున్న ఎన్నికల్లో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ కోరారు.మంగళవారం శారదా నగర్‌లోని ఒక పాఠశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్‌లో మెటీరియల్ పంపిణీ కార్యక్రమం సందర్భంగా ఆమె మాట్లాడారు.ఒకటవ డివిజన్ మినహా మిగిలిన 59 డివిజన్లలోని 272 పోలింగ్ కేంద్రాల్లో బుధవారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ ఓటింగ్ ప్రక్రియ జరుగుతుశీదని అన్నారు.సుమారు 750 మంది ఓటర్లకు ఒకటి చొప్పున పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఈ కేంద్రాలలో పని చేయడానికి ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ అధికారులు కలిపి దాదాపు 1500 మంది సిబ్బందిని నియమించడం జరిగిందని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో మంచినీరు, మరుగుదొడ్లు తదితర కనీస వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.నడవలేని వారి కోసం చక్రాల కుర్చీలు,సహాయ పడడానికి వలంటీర్లను అందుబాటులో ఉంచడం జరుగుతుందని అన్నారు. హెల్ప్‌డెస్క్, మెడికల్ క్యాంప్ కూడా అందుబాటులో ఉంటాయని అన్నారు.ఎన్నికల నిర్వహణ ప్రశాంతంగా జరగడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.కాగా బుధవారం జరగనున్న పోలింగ్‌లో1,79,624 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించు కోనుండగా..ఇందులో 89,743 పురుషులు, 89851 స్త్రీలు, 30 ఇతర ఓటర్లు ఉన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర సరుకులు పంపిణీ



## సర్పంచ్ వివాహ దినోత్సవ సందర్భంగా

**రామగిరి జనం సాక్షి:**రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు వివాహ దినోత్సవ వేడుకలు, సీనియర్ జర్నలిస్ట్ పివీరావు జన్మదిన వేడుకలు గ్రామంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా 10 మంది పారిశుద్ధ్య కార్మికులకు, ఉద్యోగులకు, ఐదుగురు నిరుపేదలకు ఉచితంగా నెలకు సరిపడా బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. సెంటినరీ కాలనీ మార్కెట్ చౌరస్తా వద్ద రామగిరి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వీరిరువురిని ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు బుర్ర తిరుపతి, కాపర్తి వెంకటేష్, కొండ్ర సుకుమార్, చిందం రమేష్, నల్లారి లింగయ్య, చింతం కిరణ్, చిలుక సురేష్, పోలు మధుకర్, జ్యోతుల ప్రవీణ్, మల్యాల రమేష్, బొల్లపెల్లి సాయికుమార్, గాజు రఘుపతి, దొంతుల మణికంఠ, మీసేవ మహేందర్, సుంకె ప్రవీణ్, రిటైర్డ్ ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ ఇనుగాల లక్ష్మీనారాయణ, గౌతం శంకరయ్య, ఐఎఫ్టీయూ ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న, రెడ్డి రమేష్, రత్నాపూర్ లో జరిగిన కార్యక్రమంలో వార్డు సభ్యులు అల్లి రమేష్, బత్తిని ప్రశాంత్, పున్నం మణితేజ, తన్నీరు ప్రదీప్, పత్తి దామోదర్, సందవేన కుమార్, కొండు అంజన్న, బోగే సతీష్, నగునూరి సతీష్, సోమారపు కనకయ్య, మెడగొండ తిరుపతి, కొవ్వూరి శ్రీకర్, అమరగొండ శ్రీనివాస్, పీట్ల శేఖర్, దండే తిరుపతి, గుమ్మడి ప్రసాద్, కట్టెకోల ఓదెలు, సెంటినరీ కాలనీ లోని రామాలయం, సాయిబాబా దేవాలయంలో పూజారులు గోవర్ధనగిరి వేణుమనోహరచార్యులు, గోవర్ధనగిరి శ్యామసుందరచార్యులు, వాలీ బాల్ టీం సభ్యులు డా.బొద్దుల జగన్, రోడ్డ బురుగు రాజు, బుద్దుల రవీందర్, ఆవునూరి శ్యామ్, దేవ శ్రీనివాస్, ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు

# బ్యాంకుల్లో కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలి

## ఆర్థిక అక్షరాస్యత ఐశ్వర్యాలకు రాచబాట

### వినియోగదారులకు యూనియన్ బ్యాంకు అవగాహన



**రామగిరి జనం సాక్షి**ప్రతి వినియోగదారుడు కేవైసీ(నో యువర్ కస్టమర్) తప్పనిసరిగా చేయించుకోవాలని రామగిరి ఎంపిడివో బద్రి శైలజరాణి, రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు, రత్నాపూర్ యూనియన్ బ్యాంక్ మేనేజర్ కొత్తర మురళి అన్నారు. రత్నాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో మంగళ వారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఫైనాన్షియల్ లిటరసీ వీక్-2026 పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఫిబ్రవరి-09 నుండి 13వ తేదీ వరకు దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం,వాలంటరీ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ (విడ్స్) ఆధ్వర్యంలో ప్రతి వినియోగదారునికి బ్యాంకు ఖాతా తెరవడానికి, నిర్వహించడానికి ఈ సదస్సు ఏర్పాటు చేస్తున్నారు.బ్యాంకు ఖాతా తెరవడానికి ఒక 'గుర్తింపు ప్రమాణపత్రం', ఇంకా 'చిరునామా ప్రమాణపత్రం తో పాటు ఇటీవల ఫోటోగ్రాఫ్ ఒకటి చాలు అని,మీ ఆధార్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, వోటర్స్ ఐడెంటిటీ కార్డ్, పాస్పోర్ట్ లేదా ఎన్‌ఆర్‌ఆజీఏ కార్డు- గుర్తింపు ఇంకా చిరునామా ప్రమాణపత్రం, రెండిటికీ పనికొస్తుందని, ప్యాన్ కార్డ్ గుర్తింపు ప్రమాణపత్రం గా మాత్రమే పనికొస్తుందని, మీ ప్రస్తుత చిరునామా మీ బ్యాంక్ ఇవ్వబడిన అడ్రస్ ప్రూఫ్ ప్రకారంగా లేకపోతే, మీ కొత్త చిరునామా తెలియజేసేందుకు ఒక మామూలు స్పష్టీకరణ పత్రం, గుర్తింపు మరియు చిరునామా ప్రమాణపత్రాల లేకపోయినా కూడా మీ ఇటీవల ఫోటోగ్రఫీ ఇంకా సంతకంతో మీరు ఒక సేవింగ్స్ బ్యాంక్ 'లఘు ఖాతా' తెరవొచ్చని, రూ. 50,000 వరకు అకౌంట్ బ్యాలెన్స్, నెలకు రూ.10,000/- వరకు విత్ డ్రాల్స్, ఇంకా ఆర్థిక సంవత్సరానికి మొత్తంగా రూ.1 లక్ష వరకు క్రెడిట్స్ సదుపాయం చక్కగా పొందవచ్చని,మీ రిస్క్ ప్రొఫైల్ ని బట్టి బ్యాంక్లకు 2, 8 లేదా 10 సంవత్సరాలకి ఒకసారి మాత్రమే కేవైసీ వివరాలను తిరిగి ఖాయపరచవలసి ఉంటుందని, కేవైసీ ప్రక్రియ వల్ల ఏదైనా కష్టం అనిపిస్తే, దయచేసి మీ బ్యాంక్ ఫిర్యాదు చేయాలని, మీ బ్యాంక్ ప్రతి చర్య మీకు సంతృప్తికరంగా లేకపోతే, మీరు ఆర్ బిఐ వారి బ్యాంకింగ్ https://ba nkingombudsman.rbi.org.in చేయవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ గంగుల సంతోష్, మాజీ వార్డు సభ్యులు కొవ్వూరి సురేష్, బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ చైతన్య, క్యాషియర్ శ్రీధర్, ప్రతిభ, దర్మల తిరుపతి, విడ్స్ సంస్థ నుండి అశోక్, రవి, సుధాకర్, సందవేన కుమార్, కారోబర్ కొండపర్తి శ్రీనివాస్, సిఏ కలికోట సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,సుల్తానాబాద్,రామగుండం,మంథని,ఫిబ్రవరి10(జనంసాక్షి)** : జిల్లాలో మున్సిపల్ ఎన్నికలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల డిస్ట్రిబ్యూషన్ సెంటర్,పెద్దపల్లి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ , మంథనిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రామగుండం లోని సరస్వతి శిశు మందిర్,లి లో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సందర్శించి ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ అర్బన్ లోకల్ బాడీస్ కు రెండవ సాధారణ ఎన్నికలు ఫిబ్రవరి 11న జరుగుతున్నాయని, మన జిల్లాలోని పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీలకు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కు పోలింగ్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సంబంధిత మున్సిపాలిటీలలో ఏర్పాటు చేశామని, ప్రతిచోట పోలింగ్ సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి చేరుకొని పోలింగ్ సామాగ్రిని ప్రశాంతంగా తీసుకుంటున్నట్లు తెలిపారు. రామగుండంలో ఏకగ్రీవమైన ఒక డివిజన్ మినహాయించి జిల్లాలోని మిగిలిన 123 వార్డులకు ఎన్నికలు జరుగనున్నాయని, దాదాపు 470 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని, 407 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రతి పోలింగ్ కేంద్రం నందు వెబ్ క్యాస్టింగ్ నిర్వహిస్తున్నామన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల బయట కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షిస్తామని కలెక్టర్ తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బంది అవసరమైన సామాగ్రి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ, ఆర్డీవోలు గంగయ్య,సురేష్,మున్సిపల్ కమిషనర్లువెంకటేష్, రమేష్, మనోహర్,సంబంధిత తదితరులు పాల్గొన్నారు.

# 12న జరిగే దేవవ్యాప్త సమ్మె విజయవంతం చేద్దాం



## సిఐటియూ జిల్లా అధ్యక్షులు ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 10,(జనంసాక్షి) : ఈ నెల 12న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేద్దామని సిఐటియూ జిల్లా అధ్యక్షులు ఎల్లారెడ్డి ప్రజలను కోరారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని గొల్లపల్లి గ్రామంలో మంగళవారం కార్మికులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం 2025, విబి జీ-రాంజీ చట్టం, విత్తన సవరణ బిల్లు, ఎల్ఐసి లో 100శాతం విదేశి పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఈ నెల 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో తెలంగాణ రాష్ట్ర కార్మిక వర్గం మొత్తం పాల్గొని జయపద్రం చేయాలని కేంద్ర, రాష్ట్ర ఉద్యోగ కార్మిక సంఘాల తెలంగాణ కమిటీలు సంయుక్తంగా నిర్ణయించినందున అందురు ముందుకు రావాలన్నారు. ఈ సమ్మెకు కార్మికులను పెద్ద ఎత్తున తరలిరావాలని, సమ్మెకు ప్రజలు సహకరించాలని కోరారు.

## మున్సిపల్ ఎన్నికలకు పటిష్ట భద్రత - 92 వార్డులు, 239 పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు

### జిల్లా ఎస్పీ వెల్లడి




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10 (జనం సాక్షి)**

722 మంది పోలీసులతో ఐదు అంచెల భద్రత ఏర్పాటు.సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక దృష్టి17 క్రిటికల్, 08 సెన్సిటివ్ మరియు 08 హైపర్ సెన్సిటివ్ కేంద్రాల వద్ద అదనపు బలగాల మోహరింపు.04 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, 10 స్ట్రైకింగ్ ఫోర్స్, 21 రూట్ మొబైల్, 05 ఎస్ హెచ్ ఓ పెట్రోలింగ్, మరియు ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలతో మున్సిపల్ ఎన్నికలకు పకడ్బందీ నిఘా163 బి ఎన్ ఎస్ ఎస్ 144 సెక్షన్ అమలు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు.ప్రతి ఓటరు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కు వినియోగించు కోవాలని.జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ మరియు బిచ్కుంద మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ అన్ని భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, తెలిపారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన అధికారుల బ్రీఫింగ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.మొత్తం 92 వార్డుల పరిధిలోని 239 పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత కోసం 722 మంది పోలీసులతో ఐదు అంచెల బందోబస్తును ఏర్పాటు చేసినట్లు వివరించారు. భద్రతా చర్యలలో భాగంగాముగురు డీఎస్పీల పర్యవేక్షణలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, 10 మంది సీఐల ఆధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్, మరియు 21 రూట్ మొబైల్ పార్టీలతో పాటు 05 ఎస్.హెచ్.ఓ పెట్రోలింగ్ బృందాలను నిరంతరం పర్యవేక్షణ కోసం రంగంలోకి దించినట్లు వెల్లడించారు.ముఖ్యంగా జిల్లాలో గుర్తించిన 17 క్రిటికల్, 08 సెన్సిటివ్ మరియు 08 హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశామని ఎస్పీ పేర్కొన్నారు. ఎన్నికలు ముగిసే వరకు పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో 163 బి ఎన్ ఎస్ ఎస్ 144 సెక్షన్ అమలులో ఉంటుందని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, వాటర్ బాటిళ్లు, ఇతర నిషేధిత వస్తువులను తీసుకురాకూడదని, ముఖ్యంగా బూత్‌లో సెల్ఫీలు దిగడంపై నిషేధం ఉంటుందని స్పష్టం చేశారు. ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా, భయపడకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించు కోవాలని, శాంతియుత ఎన్నికల నిర్వహణకు పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# రేపు దేశ వ్యాపిత సమ్మెను జయప్రదం చేయండి

## జేఏసీ కార్మిక సంఘాల పిలుపు



**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 10 (జనంసాక్షి)** : నేడు దేశ వ్యాపిత సమ్మెను జయప్రదం చేయాలని జేఏసీ కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. మంగళవారం ఆర్జీ-2 ఏరియాలోని ఓసీపీ-3 కృషిభవన్,, షవల్స్, డ్రిల్ సెక్షన్, బేస్ వర్క్‌షాప్, సిహెచ్‌పిలలో 12న జరుగు దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని జేఏసీ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని ప్రజా కార్మిక కర్షక వ్యతిరేక బిజెపి ప్రభుత్వము కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేసి చట్టబద్ధతలేని నాలుగు కోడ్లను తీసుకురావడం వలన కార్మిక వర్గము కట్టు బానిసలు అవుతారని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వీర్యం అవుతాయని, కంపెనీలు ఉంటేనే కార్మికులు ఉంటారని, కార్మికులు ఉంటేనే కార్మిక సంఘాలు ఉంటాయన్నారు. కంపెనీలు కాపాడడం కోసం దేశవ్యాప్త సమ్మెలో సింగరేణి ఉద్యోగులు పాల్గొనాలని, ఈ సమ్మెలో సింగరేణికి సంబంధించిన ప్రధాన సమస్యలైన మారుపేర్లు, విజిలెన్స్ పేరు మీద పెండింగ్‌లో ఉన్న డిపెండెంట్ ఉద్యోగాలు వెంటనే ఇవ్వాలన్నారు. గతంలో మాదిరిగా ప్రతినెలా మెడికల్ బోర్డు నిర్వహించి వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని, కార్మికుల చిరకాల వాంఛఅయిన సొంత ఇంటి పథకం అమలు చేయాలని, కార్మికులకు పెర్క్ పై ఇన్కమ్ టాక్స్ రిఫండ్ చేయాలని, సింగరేణి ఓపెన్ కాస్ట్‌లలో బొగ్గు తీసే పనిని పర్మనెంట్ ఉద్యోగులతో చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికులు ఈ సమ్మెలో అందరూ పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని, ఒకవేళ కేంద్ర ప్రభుత్వము పెడచెవిన పెడితే నిరవధిక సమ్మెకు కార్మిక వర్గం సిద్ధంగా ఉండాలని కార్మికులను కోరారు. ఈ సమావేశాల్లో ఏఐటీయూసీ కేంద్ర ఉప ప్రధాన కార్యదర్శి వై.వి రావు, బ్రాంచ్ కార్యదర్శి జిగురు రవీందర్,, ఐఎన్ టియు సి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కొత్త సత్యనారాయణ రెడ్డి, సిఐటియు బ్రాంచ్ కార్యదర్శి కుంట ప్రవీణ,, టిజిబికేఎస్ నాయకులు శ్రీనివాస రెడ్డి, ఏఐటీయూసీ నాయకులు బీ.అన్నారావు, శాంసన్, సాంబశివరావు, మహేందర్, రాజసాగర్, సేగ్గం శంకర్, కుమారస్వామి, ఐఎన్‌యూటిసి నాయకులు ఫిట్ కార్యదర్శి కొంగర రవీందర్, రాజేశం, కనకయ్య, అశోక్ , ప్రణయ్ భాస్కర్, సిఐటియు నాయకులు ఎస్.వెంకన్న, మొగిలి, బానోత్ వినయ్, టీజీబీకేఎస్ నాయకులు తిరుపతి, సదయ్య సంపత్ రెడ్డి, ఉద్యోగులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి పట్టణంలో నీ వాసవి స్కూల్ లో టెడ్డీబేర్ డే ను ఘనంగా నిర్వహించారు



**పెద్దపల్లి,ఫిబ్రవరి10(జనంసాక్షి)** : పెద్దపల్లి పట్టణంలోని భూమ్ నగర్ లోని వాసవి స్కూల్, లో మంగళవారం టెడ్డీ బేర్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చిన్నారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని టెడ్డీ బేర్ డే ప్రాముఖ్యతను వివరించారు.ఈ వేడుకల్లో స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు పాల్గొని పిల్లలను ప్రోత్సహించారు. ముఖ్య అతిథిగా వాసవి స్కూల్ చైర్మన్ పాంపాటి శ్రీకాంత్ పాల్గొని పిల్లలను అభినందించారు.ఈ కార్యక్రమం పిల్లలకు ఆనందం, సృజనాత్మకతను పెంపొందించేలా విజయవంతంగా నిర్వహించారు.

# రేణుక ఎల్లమ్మ విగ్రహానికి వెండి కళ్ళు విరాళం

పెద్దపల్లి,ఫిబ్రవరి10(జనంసాక్షి) : కమాన్ పూర్ మండలం పెంచికల్పేట్ గ్రామంలో నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ దేవాలయానికి న్యూ మారేడుపాక కు చెందిన సింగరేణి ఉద్యోగి దాడి కుమార్ స్వామి విగ్రహానికి (10,016) పదివేల పదహారు విలువ గల వెండి కళ్ళను గౌడ సంఘం అధ్యక్షులు బైరి అంజయ్య గౌడ్ కు అందజేశారు.ఈ సందర్భంగా గడ సంఘం తరపున దాతకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్సిఎస్‌టి కమిషన్ చైర్మన్ వెంకటయ్య ను కలిసిన అంబేద్కర్ యువజన సంఘం నాయకులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా పిట్లం మండలం బుర్నాపూర్ గ్రామంలో ఈ మధ్య గెలిచిన సర్పంచ్ బిజెపి ఒర్రె రాజు ముదిరాజ్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చుట్టూ ఉన్న కమ్యూనిటీ భవనంను మరియు స్థలాన్ని కబ్జా చేయాలని కంచె వేయడం జరిగింది. మమ్మల్ని అక్కడికి రాకుండా చేస్తుండని మా భవనం మరియు స్థలం లోకి సర్పంచ్ జోక్యం ఉండకూడదని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ని కలిసి శాలువా కప్పి సన్మానం చేసి వినతి పత్రం ఇచ్చిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కామారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బట్టెంకి బాల్ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు తమ్మడి స్వామి, టి. రాజు, పల్వంచ మండల అధ్యక్షులు బట్ట ప్రకాష్, ఆర్. సాయిలు, కే. సాయిలు, కే. శ్యామల, ఆర్. సాయవ్వ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.